(సీరియల్ కథ)

# మృగతృష్ణ

రచన:
శ్రీ రాధేయ.

(గత సంచిక తరువాయి)

ఇంటికెళితే ఏమైందన్నయ్యా! అంటూ సంతోషంగా ఎదురొచ్చే చెల్లికి ఏం సమాధానం చెబుతావు? బాబూ పనేమెయిందిరా నాయనా? నీకు తప్పక ఉద్యోగం వస్తుంది కదూ? అంటూ మంచాని కంటుకొనిపోయి నీకోసం ఆత్రంగా ఎదురు చూచే నీతల్లికి ఏం చెబుతావు? చెప్పు ఏమిటి నీ సమాధానం? అంతరాత్మ నిలదీసి ప్రశ్నిస్తుంటే ఏమీ దిక్కుతోచక స్టేషన్ వైపు నడిచాడు.

అప్పుడే ఎక్స్‌ప్రెస్ బండి వస్తున్నట్లు అనౌన్స్ చేయబడింది. ఇప్పుడు ఏముఖం పట్టుకుని ఇంటికెళ్ళాలి? మంచాని కంటుకుని కళ్ళలో ప్రాణాలు నిలుపుకొన్న తల్లిని ఏమని ఓదార్చాలి? ఏం నీ చెల్లెకి ఇంకా పెళ్ళి ఎందుకు చేయలేదేం అంటూ పలురకాలు అందరూ వేదిస్తూంటే ఈ లోకానికి ఏమని సమాధానం చెప్పుకోవాలి? నేనుండగా వారికి అన్నీ కష్టాలే కదా? నేను లేకుంటేను ఈ సమస్యలు పరిష్కరింప బడతాయేమో. ఛ! ఛ! ఏమిటి ఈ పాడు ఆలోచనలు అంటూ మళ్ళీతానే సర్దుకున్నాడు.

ఆలోచనలతో సతమతమయే సారథికి ఎక్స్‌ప్రెస్ వచ్చి నిలుచుంది కూడా గమనించే స్థితిలో లేదు. బయలుదేరుబోతున్నట్లుగా కేక వేసేసరికి తేరుకుని తనఉనికిని తెలుసుకున్న సారథి టికెట్ తీసుకోవడానికి కూడా వ్యవధి లేదు. మరేమీ ఆలోచించకుండా గబగబ కంపార్ట్‌మెంట్స్ వైపు నడిచాడు. అప్పటికే రైలు ప్లాట్‌ఫారం దాటిపోతూవుంది. కడ్డీని ఊతగా పట్టుకుని కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కబోయి ఒక్కసారిగా చెయ్యి తప్పుపట్టక తప్పిపోయి కాలుజారిపోయింది. అంతే కళ్ళు తెరిచేలోగా బలమైన గాయాలతో చావు బ్రతుకుల మధ్య రైలు పట్టామీద పడిపోయాడు. వెళ్ళే రైలు మరి ముందుకు సాగలేక ఆగిపోయింది.

పాపం ఎవరో రైలుక్రింద పడిపోయారు. అనుకుంటూ ప్రయాణీకులు అందరూ క్రిందికి దిగి వింతగా చూడసాగారు. అందులోనుంచి దిగిన టి.సి. కూడా వచ్చాడు హుందాగా. అక్షణంలో, నున్న సారథిని చూచిన టి. సి. ఒక్కసారిగా నిర్విణ్ణుడయ్యాడు. వెంటనే గుర్తుపట్టగలిగి అతనెవరోకాదు మిత్రుడు సారథి అని తెలుసుకున్నాడు. కానీ సారథి తన్ను గుర్తుపట్టే స్థితిలో లేడు. వెంటనే సారథిని రైల్వే హాస్పిటల్‌లో చేర్పించాడు మధు.

• • •

నా సారథి బ్రతుకుతాడంటారా! చెప్పండిసార్! అంటూ కన్నీళ్ళతో డాక్టర్ చేతులు పట్టుకున్నాడు మధు. సారీ మిస్టర్ మధూ! "ఐకాంట్ సే" చాలా బలమైన గాయాలు తగిలాయి మెదడును.

డాక్టర్! నా సారథిని బ్రతికించండి, ఎంత ఖర్చయినా సరే అంటూ బ్రతిమాలుడుతున్న మధును వీపు తట్ట, సారీ! మధూ అంటూ వెళ్ళిపోతున్న డాక్టరును చూచి నోటమాటలు రాలేదు మధుకు. అప్పుడే కొంచెం స్పృహవచ్చిన సారథి వద్దకు ఆత్రంగా వచ్చాడు మధు.

సారథీ నేనురా...నీ మధుని అంటూ కళ్ళల్లోకి ఆత్రంగా చూచాడు. సారథి బరువుగా కనురెప్పలు తెరచి "మధు" అని మాత్రం అనగలిగాడు. ఎంత ఘోరం జరిగిపోయిందిరా! ఆ దేవునికి నీపై ఇంత కక్ష ఎందుకురా? నిన్ను నేనే నా చేతులారా బలిచేసుకున్నానురా సారథీ అంటూ తంచాడుకుంటూ చిన్నపిల్ల వాడిలా విలపించాడు.

నర్సులంతా ఆశ్చర్యంగా అతణ్ణి చూస్తున్నారు. పిచ్చి మధూ! ఎందుకు బాధపడతావ్? అందరూ నీలాంటి అదృష్టవంతులే పుట్టరు నాలాంటివారు నూటికి తొంభైమందిఉన్నారు ఈ లోకంలో. వారంతా నాలాగే ఈ కష్టాలతో ఎదురీదలేక చివరికిలా అంతమైపోతూవుంటారు అంటూ ఆయాసంగా సారథి మాట్లాడు

తున్న ప్రతిమాట మధు గుండెల్లో గ్రుచ్చుకొంటూ వుంది.

ఉద్యోగం చేసి తల్లిని సుఖపెట్టాలని, చెల్లికి మంచి వరుణ్ణి తెచ్చి పెళ్ళిచేయాలని ఆశించిన నేను ఏ ఒక్కటి కూడా నిజం చేయలేకపోతున్నానురా మధూ!

మిస్టర్ మధూ! ఎక్కువగా మాట్లాడించకండి అతణ్ణి, అంటూ డాక్టర్ హెచ్చరించాడు.

నన్ను ఆటంక పరచకండి డాక్టర్_నేను బ్రదికేది కొన్ని నిముషాలు మాత్రమే! ఈ కొన్ని నిమిషాలు మాత్రమే! ఈ కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా ప్రాణాలు బిగపట్టలేను...సారధీ అంటూ గుండెపై తలదూర్చి వెర్రిగా రోదిస్తున్న మధును చూచి ఏ ఆశయం సాధించాలని కాలేజి చేరానో ఫస్ట్‌క్లాస్‌లో పాసై సాధించానే తప్ప నా జీవితాశయాన్ని నెరవేర్చుకోలేక పోయాను మధూ!...అమ్మ కష్టాలను గట్టెక్కించలేదు, చెల్లికి పెళ్ళైనా చేయకముందే నాకు ఈ భూమ్మీద నూకలు చెల్లిపోయాయిరా... ఆ మాటల్లో, ఆవేదన ఒక్క మధుకు మాత్రమే అర్థమవుతుంది. వింటూంటే మధుకు కన్నీరు ఆగలేదు. అనుభవించిన సారధికి ఆ కన్నీరు కూడా రాలేదు.

సారధీ! నువ్వు మరోలా అనుకోకపోతే నీ చెల్లిని నేను చేసుకుంటానురా! అన్నాడు మధు, దృడ నిశ్చయంతో.

అంతే! ఒక్కసారిగా తొంబై ఏనుగుల బలం వచ్చినట్లైంది సారధికి. మదూ ఏమిటి నువ్వనేది...నాతో పరాచికాలాడుతున్నావా? ఇంకా ఎందుకురా నాకు ఆశ కల్పిస్తావ్ అంటూ మరుక్షణంలోనే ఫీలయ్యాడు సారధి.

సారధి! పరాచికాలికిది సమయంకాదు నేను నీకిదే మాట ఇస్తున్నాను. నన్ను నమ్ము, నీ చెల్లిని నా భార్యగా స్వీకరిస్తాను. నన్ను ఈ సహాయమైనా చేయ

No, 4964

పవర్‌వారి మూడు రత్నములు

పవర్‌స్కూల్ పవర్‌స్బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు : మాచ్‌లెస్ పైలెట్ పవర్ ఇంటర్‌లాక్ బాలాజీ ఫేన్సీ జెట్టీలు, మరియు కలర్ శర్టులు.




ఇవిగో :...

మీకు హాయినిచ్చే

బ్రైట్‌లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :—

Phone : 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

నిస్తావా? నీ చెల్లిని నేను స్వీకరించి నీ తల్లిని నేను పోషించుకుంటాను అంటూ సారధి చేతులో చెయ్యి వేశాడు మధు.

నిజమా మధూ...నా సాంతి అంత అదృష్టవంత రాలా...మధూ...నా మధూ...నీదెంత మంచి హృదయ మురా...ఇంక నాకేం పర్వాలేదు. నేను హాయిగా చచ్చి పోతాను ... ఇన్నాళ్లూ ఏడ్చినా నేడు నవ్వుతూ ప్రాణాలు విడుస్తాను. నేటితో నా సమస్యలు పరిష్కరింప బడ్డాయి వస్తాను...మధూ...మధు చేతిలోని సారధి చెయ్యి మంచులాగా చల్లగా అయిపోయింది. సారధి ప్రాణాలు గాలిలో కలిసిపోయింది.

సారధీ! అంటూ పిచ్చిగా రోధించాడు మీాదపడి.

* * *

తలుపు చప్పుడు వినపడగానే ఎవరూ అంటూ తలుపు తీసినది సాంతి. తన అన్న స్నేహితుడు మధు రావటం ఆశ్చర్యమేసింది ఇంతకు ముందొకసారి అన్న వెంట మధు తమ ఇంటి వొచ్చినందువలన పరిచయం కల్గింది మధుతో సాంతికి.

ఓ మీారా రండి అంది చిరునవ్వుపులుముకొని మరు మాట్లాడకుండా మౌనంగా ఇంట్లోకి నడిచాడు మీా అమ్మ గారెక్కడ అన్నాడు గంభీరంగా ప్రక్కగదిలో వుంది. నాలుగు రోజులైంది గుండె నొప్పుతో విపరీతంగా భాధ పడుతున్నది. అన్నయ్య ఇంకా రాలేదు నాకేమిటో చాలా భయంగా వుంది అంటూ తల్లివున్న గదిలోనికి పిలుచుకుని పోయింది.

అమ్మా అంటూ పిలిచిన పిలుపుకు జానకమ్మ కను రెప్పలను బలవంతంగా తెరిచి చూచింది తనకొడుకే వచ్చాడన్న ఆరాటంలో.

నేనమ్మా! మధును...సారధి స్నేహితుణ్ణి నువ్వా బాబూ! ఎప్పుడొచ్చావు, సారది వచ్చాడా! అంటు ప్రశ్నల వర్షం కురిపించింది.

ఇంకా రాలేదు త్వరలో వస్తాడు నువ్వేం దిగులు పెట్టుకోకు అన్నాడు మధు రాలేదూ...నా బాబు ఇంకా రాలేదా...నే నెంత పాపిష్టిదాన్ని పో పో అంటు పంపించాను. పాపం నా బాబు ఎన్ని అవస్తలు పడుతున్నాడో ఏమో.

ఇలాంటి పరిస్థితుల్లో సారధి మరణవార్త వారికెలా తెల్పాలో అర్థంగాలేదు మధుకు. చెబితే జానకమ్మ పరిస్థితి దారుణంగా మారుతుంది. కాని నిజాన్ని ఎన్నాళ్ళని కప్పిపుచ్చగలడు. ఈ రోజు కాకపోయినా రెండు మూడు రోజులకంటె ఎక్కువ బ్రతికేటట్లు కనిపించ లేదు ఆమె తనకు, ప్రక్కనే నిల్చున్న సాంతి కన్నీరు ఆగలేదు.

సాంతీ ఇలాగా...అని ప్రక్కగదిలోనికి పిలిచాడు మధు. మధువైఖరి అర్థంకాలేదు సాంతికి.

చూడు సాంతి నేనొక భయంకర సత్యాన్ని నీకు చెప్తున్నాను నీవు మాత్రం ఈ విషయం అమ్మకు చెప్పకు తెలిపితే పరిస్థితి తారుమారైపోతుంది జాగ్రత్త.

మధు హెచ్చరిక వినగానే సాంతి గుండెలు గుబేల్ మన్నాయి...ఆత్రం హెచ్చింది, చెప్పండి ఏమిటి? అంది భయంతో.

ఇక మీా అన్నయ్య రాడు సాంతీ! సాశ్వతంగా వెళ్ళిపోయాడు ఎంతో నిగ్రహించుకుని చెప్పిన మధుకు కన్నీరాగలేదు. ఏమిటి మీారనేది మధుగారూ? మా అన్నకేమైంది చెప్పండి? నిజమా! కాదని చెప్పండి నేను నమ్మలేను.

నిజం సాంతి! నన్ను నమ్ము అంటు తన సూట్ కేసు లోని కర్టును పైకి తీసాడు. ఇది మా అన్నయ్య కర్టు. ఇది నేనే తీసి పంపించాను. ఇది మీా దగ్గరకెలా వచ్చింది ఇదంతా నాకేలా అర్థంగావటం లేదు ఏమైంది మధు గారూ, మా అన్నయకేమైంది అంటు చీర చెంగు నోట్లో కుక్కుకుని విలపించింది. ట్రైన్ ఆక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయాడు సాంతి!

అన్నయ్యా! ఎంతపని జరిగిందన్నయ్యా! నేనెంత పాపిష్టిదాన్ని, నువ్వువెళ్ళనంటున్నా నిన్ను బలవంతం చేసి నిన్ను దూరం చేసుకున్నా నన్నయ్యా...అంటు ఆరు స్తుంటె, గట్టిగా అరువకు సాంతీ! ఈ విషయం ఇప్పుడిప్పుడే అమ్మకు తెలియనియ్యవద్దు...నాకు ప్రాణమిత్రుడు పోయాడు నీకు ప్రాణాలిచ్చే అన్నయ్య పోయాడు సాంతి!

ఎంత పని జరిగిందండీ! అన్నయ్యా! నిన్ను దేవుడు వని తలచానే! ఆ దేవునికే ఈ శిక్షా...అంటు మౌనంగా ఎడ్చి ఏడ్చి కళ్ళు ఎర్రగా ఉబ్బిపోయింది సాంతికి.

సాంతీ మీా అన్నయ్యకు నేనొక మాట ఇచ్చాను.

ఏమిటి మీరు మా అన్నయ్యతో మాట్లాడారా? చెప్పండి ఏమన్నాడో...అంది ఆవేశంగా...

నిన్ను నా భార్యగా స్వీకరిస్తానని...మీ అమ్మను మనతో పాటు ఉంచుకుంటానని మాట ఇచ్చాను సాంతీ!

అబద్ధం! నేను నమ్మను అంది ఆవేసంగా.

నిజం సాంతీ! నామాట విను, మీ అన్నయ్య చేతిలో చెయ్యివేసి ప్రమాణం చేసాను సాంతీ నన్ను నమ్ము,

అన్నయ్యా! నన్ను పెళ్ళికూతురు చేసి అత్తవారింటికి పంపుతానని ఆరోజు నీ వన్నమాట ఇంకా నువ్వు మరిచిపోలేదా అన్నయ్యా! నా సుఖాన్నికోరి నిన్ను త్యాగంచేసుకున్నావా...నువ్వు దేవుడువి అన్నయ్యా! నిజం! దివ్వెన వెలిగించి నీకు పూజ చేస్తాను.

లే సాంతి! ఎందుకేడుస్తావు. అమ్మను శ్రద్ధగా చూసుకుందాం పద సాంతీ ప్రక్కగదిలోవున్న తల్లి శ్రద్ధగా ఈ మాటలన్నీ విన్నదని ఆమె మూర్ఛపోయి తేరుకునే సరికి అరగంటపైగా పట్టిందని వారికి తెలియదు కాబోలు సాంతి తృళ్ళిపడి అమ్మా, అమ్మా అంటు కుదిపింది. నీరసంగా వినిపిస్తున్న మూలుగులు తప్ప ఆమె నుండి జవాబురాలేదు. మూసుకున్న కళ్ళనుండి దారాపాతంగా ప్రవహిస్తున్న కన్నీటి ధారలు తప్ప.

అమ్మా ఒక్కసారి చూడమ్మా! నేనమ్మా నీ సాంతి మధు అవాక్కయి నిలిచిపోయాడు. బలవంతంగా కనురెప్పలు ఎత్తి చూసింది జానకమ్మ. వారిలో ఆశ మోలకెత్తింది, కొంచెం కదలిక కనిపించింది. వారిలో ఆనందం పెరిగింది. వారిద్దరి చేతులూ కలిపింది, మరుక్షణం సాశ్వతంగా కన్నుమూసింది. జీవితాంతం తోడూనీడగా కలిసి వుండాలని నోటితో చెప్పలేని భావాలను కళ్ళతో వ్యక్తం చేసి ఆ చేతులను మెడపై చేర్చుకుని ప్రసాంతంగా నిదురించింది, తనయుని కలుసుకోవటానికి ఆత్రంగా వెళ్ళిపోయింది. అవాక్కులా శిలా ప్రతిమలా నిలిచిపోయింది సాంటి.

సాంతీ అంటు మోమును తనవైపు త్రిప్పుకుని కళ్ళలోకి చూచాడు బాధగా అంతవరకూ ఆగిన కన్నీటి జలది ఒక్కొక్కరిగా ఉప్పొంగింది. అన్నయ్యా, అమ్మా ఇద్దరూ నన్నొంటిరిదాన్ని చేసి వెళ్ళిపోయారండీ అంది.

నేనున్నంతవరకూ నీకు ఒంటిరితనం లేదు సాంతి! నీకు నేను, నాకు నువ్వు మనిద్దరికీ అండంగా ఆ దేవుడున్నాడు.

వెక్కిళ్ళమధ్య విడుపునాపుకోవటానికి ప్రయత్నిస్తూ మధు హృదయంలో తలదాచుకుంది. సాంతీ! ఇక వైవ సాక్షిగా మనం భార్యా భర్తలం ఈరోజే మన పెళ్ళి రిజిస్టరాఫీసులో జరుగుతుంది రెండురోజుల్లో డ్యూటీకి జాయిన్ కావాలి అన్నీ సర్దుకో సాంతి వెళ్దాం.

ఉన్న ఇల్లు అప్పులకు సరిపోయింది. సాంతి, మధు చేతులు కలుపుకొని బయటికి నడిచారు. మధు అడుగులో తను అడుగేస్తూ ఆసరాగా అతని చెయ్యి పట్టుకొని నడిచిపోయింది సాంతి.

వీరిద్దరి అనుభందం చూసి సంతుష్టగా నవ్వుకొన్నారు అమరలోకంలో నున్న జానకమ్మ-సారధి.

(సంపూర్ణం)



ఎల్లప్పుడూ...

ఒలింపిక్
బ్లూ బర్డ్ బనియన్లనే
ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు - 638 604